క్లుప్తంగా

కల్వర్టు పరిశీలన


కల్వర్టును పరిశీలిస్తున్న ఇరిగేషన్ ఏఈ

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం ప్రధాన రహదారిపై కల్వర్టు చిన్నగా ఉంది. దీంతో రోడ్డుపై నుంచి నీళ్లు పారుతున్నాయని ఇరిగేషన్ ఏఈ తిలక్‌రాజ్ అన్నారు. శనివారం రోడ్డుపై నుంచి చెరువు నీళ్లు పారుతుండటంతో కల్వర్టును పరిశీలించారు.

అలుగు ధ్వంసం


వృథాగా పోతున్న నీరు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని సంగాయిపేట అల్లువారి కుంట అలుగును శనివారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో కుంటలోని నీరు వృథాగా పోతుందని కుంట ఆయకట్టు కింది రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

చాకరిమెట్లలో పూజలు


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ రాజు

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఈఓ శ్రీనివాస్, ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, ప్రధాన అర్చకులు తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి సహకరించాలి

పెద్దశంకరంపేట(మెదక్): ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని అల్లాదుర్గం సీఐ జార్జ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మాడ్చెట్‌పల్లి గ్రామంలో కమ్యూనిటీ కనెక్టివిటీ పోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన ధృవపత్రాలు లేని 43 బైకులు, 1 కారు, 8 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. 100కి సమాచారం అందించాలని సీఐ సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు బాలరాజు, సత్యనారాయణ, రమేశ్, ప్రవీణ్‌రెడ్డి తదితరులున్నారు.

పేదలకు అండగా రెడ్‌క్రాస్


టార్పాలిన్లు అందజేస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

మెదక్‌జోన్: పేద ప్రజలకు ఎప్పుడు రెడ్‌క్రాస్ సొసైటీ అండగా ఉంటుందని ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి సుభాశ్‌చంద్రబోస్ అన్నారు. ఆరురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని గోల్కొండ వీధి ఎస్సీ కాలనీ పలు పెంకుటిళ్లతో పాటు పూరిగుడిసెలు ఉరుస్తున్నాయి. ఈ విషయం తెలుసుకున్న రెడ్‌క్రాస్ సభ్యులు శనివారం వారికి టార్పాలిన్లు అందజేశారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ సులోచన ప్రభురెడ్డి, రెడ్ క్రాస్ మెదక్ శాఖ చైర్మన్ డా.ఏలేటి రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాల్వ నిర్మాణంలో నాణ్యత లోపం


పట్టణంలోని ఆవుసులోని కుంటలో కూలిన మురుగు కాల్వ

తూప్రాన్: పట్టణంలోని 6వ వార్డు ఆవుసులోని కుంటలోని మురికి కాల్వ నాణ్యత లోపంతో నిర్మించిన 15 రోజుల్లోనే కూలింది. నాణ్యత ప్రమాణాలపై ఉన్నతాధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మొరాయిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్

- చందాలతో మరమ్మతులు
- ఆందోళనలో రైతులు


రేగోడ్: కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను చూపిస్తున్న రైతులు

రేగోడ్(మెదక్): ప్రభుత్వం ఇరవై నాలుగు గంటల కరెంట్ సరఫరా చేస్తున్నామని ప్రకటనలు చేస్తున్నా.. ఏదో ఒక రకంగా విద్యుత్ సమస్యతో రైతులు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. రేగోడ్‌లో ఏడుమార్లు ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే.. రైతులే చందాలు వేసుకుని మరీ మరమ్మతులు చేయించినా.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ట్రాన్స్‌ఫార్మర్ పని చేయడం లేదు. ట్రాన్స్‌కో డీఈ కింది స్థాయి సిబ్బందికి ఆదేశించినా.. పట్టించుకోవడలేదని రైతులు శనివారం 'సాక్షి'తో తమ ఆవేదనను పంచుకున్నారు.

అవస్థల్లో రైతన్న

మండల కేంద్రం రేగోడ్‌లోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. ఈ ట్రాన్స్‌ఫార్మర్ కింద సుమారు పది వ్యవసాయ బోరుబావులు, ఇరవై ఎకరాల భూమి ఉంది. ఇందులో వరిపంట సాగు చేస్తారు.

- ఏటా పంట సాగు చేసేందుకు నానా తంటాలు పడుతుంటారు. ఈ వర్షాకాలం పంట సాగు చేసేందుకు భూములన్నీ దున్ని సిద్ధంగా ఉంచినా.. నాట్లు వేసేందుకు నోచుకోవడం లేదు.
- ట్రాన్స్‌ఫార్మర్ పాడైపోవడంతో పంట వేయలేదు. సుమారు ఏడుమార్లు ట్రాన్స్‌ఫార్మర్ పాడైపోవడంతో చందాలు వేసుకొని ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు చేయించినా ఉపయోగంలోకి రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- ఒక్కోమారు మరమ్మతుల కోసం సుమారు రూ.6వేల వరకు ఖర్చు అవుతుందని, అయినా ఫలితం లేదంటున్నారు.
- ప్రజాప్రతినిధులు, అధికారులు సమస్యను పట్టించుకోవడంలేదని, కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. పై విషయమై వివరణ కోసం సంబంధిత డీఈ వెంకటేశ్వర్‌కు ఫోన్‌చేయగా.. త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వర్షాలకు కూలిన ఇళ్లు


శివ్వంపేట(నర్సాపూర్): దొంతిలో కూలిన ఇల్లు


పెద్దశంకరంపేటలో వర్షానికి కూలిన ఇళ్లు


కొడిపల్లి(నర్సాపూర్): వెంకట్రావ్‌పేటలో..


అల్లాదుర్గం(మెదక్): కోమటికుంట తండాలో ..

అల్లాదుర్గం(మెదక్): నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అల్లాదుర్గం మండలంలో పలు ఇళ్లు కూలిపోయాయి. శనివారం కోమటికుంట, గోల్లకుంట, నడిమితండాలో కూలిన ఇళ్లను తహసీల్దార్ తులసీరాం పరిశీలించారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో పలు గ్రామాల్లో చెరువులు మత్తడి దాటి ప్రవహిస్తున్నాయి. పలు చోట్ల ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని గోమారం పెద్ద చెరువు నిండి అలుగు పారుతున్నాయి. దీంతో శనివారం సర్పంచ్ లావణ్యారెడ్డి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా 22 ఇళ్లు పాక్షికంగా, ఒక ఇల్లు పూర్తిగా కూలిపోయినట్లు రెవెన్యూ సిబ్బంది చెప్పారు.

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వివిధ గ్రామాల్లో 63 ఇళ్లు పాక్షికంగా ధ్వసం అయినట్లు డిప్యూటీ తహసీల్దార్ తారాబాయ్, ఆర్‌ఐ శ్రీహరి తెలిపారు.


చిలప్‌చెడ్(నర్సాపూర్): సోమక్కపేట్ అలుగు వద్ద చేపలు పడుతున్న యువకులు


శివ్వంపేట(నర్సాపూర్): గోమారం పెద్ద చెరువు అలుగుపారుతున్న దృశ్యం

ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీ అందిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

పాపన్నపేట(మెదక్): మండలంలోని గాంధారిపల్లి గ్రామానికి చెందిన శివయ్యకు వైద్య చికిత్స కోసం రూ.3 లక్షల ఎల్‌ఓసీని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బాధిత కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్మన్


అదనపు కలెక్టర్‌తో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

మెదక్ కలెక్టరేట్: అదనపు (రెవెన్యూ) కలెక్టర్‌గా నూతనగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లను శనివారం మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ జానకీ రాంసాగర్ ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్యపరీక్షలు

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ధర్మాసాగర్, కొడిపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం వైద్యసిబ్బంది గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ధర్మాసాగర్‌లో ఏఎన్‌ఎం చంద్రకళ వైద్యపరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీహెచ్‌ఓ రమేశ్, ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ శశికళ తనిఖీ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు పద్మ, సుమిత్ర మహిళలు పాల్గొన్నారు.

రాజిపేట – జాజితండా రాకపోకలు బంద్


సంగయ్యవాగు లోలేవర్‌ను పరిశీలిస్తున్న పీఆర్ డిప్యూటీఈఈ అమరేశ్వర్

కొడిపల్లి(నర్సాపూర్): వర్షాల కారణంగా కొడిపల్లి మండలంలోని రాజిపేట, జాజితండా మధ్యలోని సంగయ్యవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో రెండు గ్రామాల మధ్య మూడు రోజులుగా రాకపోకలు బంద్ అయ్యాయి. దీంతో ఇరు గ్రామాలతో పాటు రహదారి వెంట గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కాగా శనివారం వరద కొద్దిగా తగ్గడంతో పీఆర్ డిప్యూటీ ఈఈ అమరేశ్వర్ సంగయ్యవాగు వద్ద ఉన్న లోలేవల్ బ్రిడ్జ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో జాజితండా సర్పంచ్ రమేశ్, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, నరహరి పాల్గొన్నారు.

అండర్‌పాస్ రైల్వే బ్రిడ్జి వాటర్ లీకేజీ


బ్రిడ్జి నుంచి కింద పారుతున్న వర్షపునీరు

చిన్నశంకరంపేట(మెదక్): మండలం మిర్జాపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో కోటి రూపాయలతో నిర్మించిన రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి నుంచి వాటర్ లీకేజీ అవుతోంది. ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మిర్జాపల్లి నుంచి చిన్నశంకరంపేట వైపు వెళ్లే రహదారిపై ఉన్న అండర్‌పాస్ రైల్వేబ్రిడ్జి వాటర్ లీకేజీ ఏర్పడింది. రైల్వే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అక్రమ నిర్మాణాలకు నోటీసులు


నిలిచిపోయిన ఆలయ నిర్మాణ పనులు

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గంలో అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి నోటీసులు జారీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి సవిత అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంచాయతీ అనుమతి లేకుండా కొందరు భారీ భవనాలు నిర్మిస్తున్నట్లు గ్రామస్తులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు విచారణ చేసి అనుమతి లేని నిర్మాణాలకు నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు.

దేవాలయ నిర్మాణం అక్రమమా..?

ఎస్‌ఎస్‌కే సమాజ్ ఆధ్వర్యంలో అల్లాదుర్గంలో భూమి కొనుగోలు చేసి సొంత పట్టా భూమిలో సహస్త్రార్జున దేవాలయం నిర్మిస్తున్నట్లు ఆలయ వైస్ చైర్మన్ వెంకటేశ్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. వేలాది మంది భక్తులు కొలిచే ఆలయ నిర్మాణం అక్రమమావుతుందా అని ప్రశ్నించారు. దేవాలయ నిర్మాణ అనుమతి కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశామన్నారు. ఆలయానికి వచ్చే భక్తులు ఉండేందుకు గదులు మాత్రమే నిర్మిస్తామన్నారు. పనులు నిలిపివేస్తే ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు, పంచాయతీ అధికారులు సహకరించాలని కోరారు.

వైభవంగా గోదాదేవి తిరునక్షత్ర మహోత్సవం


కోదండ రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

మెదక్ మున్సిపాలిటీ: జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయంలో శనివారం గోదాదేవి అమ్మవారి తిరునక్షత్ర (పుట్టిన రోజు) మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు భాష్యం మధుసూదన్ చార్యుల ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారికి అభిషేకం, నిత్య కార్యక్రమాలు, నివేదనలు, నీరాజన మంత్రపుష్పాలు, తీర్థగోష్టి నిర్వహించారు. పూర్వ ఫల్గుణి నక్షత్రం రోజున నిర్వహించే గోదాదేవి అమ్మవారి తిరునక్షత్రం సందర్భంగా అమ్మవారికి విష్వక్సేన పూజ, ప్రత్యేక అభిషేకం (తిరుమంజనం), విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు, ఆలయ కమిటీ చైర్మన్ బండ నరేందర్, సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదభరితంగా తుమ్మ కొమ్మలు

శివ్వంపేట(నర్సాపూర్): తూప్రాన్ – నర్సాపూర్ హైవే శివ్వంపేట గ్రామ శివారులో రాజన్న వాగు బ్రిడ్జి వద్ద ప్రమాదభరితంగా తుమ్మ కొమ్మలు ఉన్నాయి. రోడ్డుపై ప్రమాదం చోటుచేసుకోక ముందే సంబంధిత అధికారులు బ్రిడ్జిపై ఉన్న తుమ్మ చెట్టుని తొలగించాలని ప్రయాణికులు కోరారు.


బ్రిడ్జిపై ఉన్న తుమ్మ చెట్టు కొమ్మలు

రేయిన్ కోట్స్ అందజేత


రేయిన్ కోట్స్ అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): పారిశుద్ధ్య కార్మికుల శ్రేయస్సుకు కృషి చేస్తామని రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ అన్నారు. శనివారం కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులు 52 మందికి ఆయన రేయిన్ కోట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, కౌన్సిలర్ సుందర్‌సింగ్, మేనేజర్ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, బాలు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నిందితులను కఠినంగా శిక్షించాలి

నర్సాపూర్: మణిపూర్‌లో ఆదివాసి మహిళలను అతి క్రూరంగా హింసించిన నిందితులను కఠినంగా శిక్షించాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు నర్సింలు అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ.. మణిపూర్‌లో జరిగిన దుర్ఘటనపై వెంటనే ప్రభుత్వం స్పందించక పోవడాన్ని ఖండించారు. సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ మాణయ్య, జిల్లా అధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యక్షుడు స్వామిదాస్, పాల్గొన్నారు.

మెదక్‌జోన్: మణిపూర్‌లోని కాంగ్‌పోక్సీ జిల్లాలో జరిగిన ఘటనను టీపీటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా అధ్యక్షుడు సంగయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రాంరెడ్డిలు శనివారం ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

◆ స్వగ్రామానికి చేరిన సాయిలు

నర్సాపూర్ రూరల్: ఈనెల 20న మండలంలోని రెడ్డిపల్లి సమీపంలో రోడ్డు పక్కన వర్షంలో పడి ఉన్న కామారెడ్డి జిల్లా పిట్లం మండలం బర్నాపూర్ గ్రామానికి చెందిన సాయిలు ఇంటికి చేరుకున్నాడు. ఈనెల 20న రోడ్డు పక్కన వర్షంలో పడి ఉన్న సాయిలును నర్సాపూర్ సీడీపీఓ భార్గవి కారులో వెళ్తుండగా గమనించి అతన్ని రెడ్డిపల్లి పీహెచ్‌సీలో చేర్పించి వైద్యం చేయించిన కథనాన్ని సాక్షి ప్రచురించింది. సీడీపీఓ అతని కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి అతన్ని శనివారం కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

◆ తోటల పెంపకానికి ప్రభుత్వ ప్రోత్సాహం

కొల్చారం(నర్సాపూర్): ఉద్యానవన శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్లతోట పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని ఏపీఓ మహిపాల్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం కింద 14 రకాల పండ్ల తోటలు సాగుకు అవకాశం ఉందని, మండలంలో ఆసక్తిగల రైతులు ఈనెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకునే రైతులు గ్రామ స్థాయిలోని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్, ఏఈఓలు, ఏఓ, మండల పరిషత్ అధికారిని గాని సంప్రదించి రాయితీ పొందాలని సూచించారు.

◆ బీఎల్‌ఓలకు శిక్షణా తరగతులు

వెల్దుర్తి(తూప్రాన్): రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని మాస్టర్ సూపర్‌వైజర్‌లు లక్ష్మీనారాయణ, సత్యనారాయణ బీఎల్‌ఓలకు శిక్షణా తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగవర్ధన్, గిర్దావర్‌లు జయభారత్‌రెడ్డి, ధన్‌సింగ్, ఉమ్మడి మండలంలోని బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

◆ ఆర్థికసాయం చేయాలి

నర్సాపూర్: వర్షాలకు ఇళ్లు కూలిన బాధితులకు వెంటనే ఆర్థికసాయం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ కోరారు. ఆయన వెంట బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ ఉన్నారు.

◆ నేటి నుంచిఆకలి కేకల సంఘర్షణ సైకిల్ యాత్ర

మెదక్ కలెక్టరేట్: జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ సమస్యల పరిష్కారానికి నేటి నుంచి 27 వరకు సంఘర్షణ సైకిల్‌యాత్ర నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ పేర్కొన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మెదక్‌లో మాట్లాడుతూ.. విద్యాఅభివృద్ధి, శాస్త్రీయ విద్య, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం జరిగే సంఘర్షణ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ సంఘర్షణ సైకిల్ యాత్రను 23న పెద్దశంకరంపేట మండలంలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ సహాయ కార్యదర్శి అజయ్, జిల్లా కమిటీ సభ్యులు నవీన్ పాల్గొన్నారు.

◆ పొలాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఆరు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పంట పొలాల్లో భారీగా నీరు చేరిందని, రైతులు తమ పంట పొలాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని ఏఈఓ రమ్య అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరి, కూరగాయల మడులతో పాటు, వర్షాధార పంటలైన పత్తి, కంది, మొక్క జొన్న, జొన్న సాగు చేస్తున్న రైతులు తమ పొలాల్లో నీరు చేరితే, ఆ నీటిని బయటకు పంపేలా కాల్వలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా అధికంగా నీరు, తేమ ఉన్న పంటలకు ఎరువులు వేయడం వాయిదా వేసుకోవాలన్నారు. తేమ ఉన్న మొక్క ఎరువులను తీసుకోవడం జరగదని, పైగా ఎరువు వేడికి మొక్కల వేర్లు కుళ్లిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ విధమైన సూచనలు పాటించి రైతులు తమ పంటలు కాపాడుకోవాలన్నారు.

◆ తాగునీటిపై జాగ్రత్తలు తీసుకోవాలి

నర్సాపూర్: వర్షాలు కురుస్తున్నందున ప్రతీ ఒక్కరు తాగునీటిపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ పథకం డీఈఈ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగు నీటిని కాచి చల్లార్చిన అనంతరం తాగాలన్నారు. గ్రామాల్లోని నీటి ట్యాంకుల్లో ట్యాంకు కెపాసిటిని బట్టి బ్లీచింగ్ పౌడర్ ప్రతీ రోజు కలుపాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు.

◆ బియ్యం అందక ఇబ్బందులు

శివ్వంపేట(నర్సాపూర్): జూలై నెలాఖరు అవుతున్నా.. ఇప్పటికి రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేపట్టకపోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్ ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు నెలవారీగా రేషన్ దుకాణాల ద్వారా అందాల్సిన బియ్యం రాకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.

◆ చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణకు ఆగస్టు రెండో వారంలో చలో మాదిగ చలో హైదరాబాద్ మాదిగ విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఈ మేరకు శనివారం నిజాంపేటలో ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ పాల్గొంటారు. కార్యక్రమంలో మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు లత, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు యాదగిరి, మురళి, రాజ్యలక్ష్మి, జాన్, శివనూరి రామస్వామి, మండల ఇన్‌చార్జ్ సురేశ్, బాబు, రామస్వామి పాల్గొన్నారు.

◆ బీఎస్పీ బలోపేతానికి చర్యలు

చేగుంట(తూప్రాన్): జిల్లాలో బీఎస్పీ బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు నర్సింలు అన్నారు. శనివారం ఆయన చేగుంటలో మాట్లాడుతూ.. ఉమ్మడి చేగుంట మండలంలో పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన పనులపై నాయకులతో చర్చించనున్నట్లు తెలిపారు. జిల్లా ఇన్‌చార్జ్ మానయ్య, లక్ష్మి, మండలాధ్యక్షుడు భానుచందర్ ఉన్నారు.

◆ నివాళి

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలం వల్లూర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో థౌర్యానాయక్ మృతి చెందడం బీఆర్‌ఎస్‌కు తీరని లోటని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజు అన్నారు. అతనితో పాటు అతని కుమారుడు అంకిత్ మరణం బాధకరం అన్నారు.

చేగుంట(తూప్రాన్): వల్లూర్ శివారులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు తౌర్యానాయక్‌తో పాటు అతడి కుమారుడు అంకిత్‌ల చిత్ర పటానికి నాయకులు చేగుంటలో నివాళులర్పించారు. కార్యక్రమంలో సత్యనారాయణ, లక్ష్మణ్, రవి, బిక్యా తదితరులు ఉన్నారు.

◆ రిటైర్డు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నర్సాపూర్: రాష్ట్రంలో ఉన్న రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వైద్య, ఆర్థిక మంత్రి హరీశ్‌రావును శనివారం కలిసి కోరినట్లు రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి చెప్పారు.

సన్మానం

◆ చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్ పోలీస్‌స్టేషన్‌లో ఐదేళ్లుగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ ఉపేందర్‌గౌడ్‌ను శనివారం ఎస్‌ఐ మహ్మద్ గౌస్‌తో పాటు సిబ్బంది సన్మానించారు.

◆ పంటల పరిశీలన

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్, వెల్మకన్నలో వర్షాలతో నీట మునిగిన పంటలను శనివారం ఏఈఓ రాజశేఖర్‌గౌడ్, దివ్యశ్రీ పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

◆ అల్లాదుర్గం విద్యుత్ ఏఈగా చంద్రగిరి శివాజీ

అల్లాదుర్గం(మెదక్): విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మండల విద్యుత్ ఏఈ చంద్రగిరి శివాజీ అన్నారు. శనివారం అల్లాదుర్గం విద్యుత్ ఏఈగా బాధ్యతలు చేపట్టారు.

◆ పరిసరాల పరిశుభ్రత అవసరం

చిన్నశంకరంపేట(మెదక్): సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండేందుకు ప్రతీ ఇంటి ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూరారం సర్పంచ్ నీరజా కోరారు. శనివారం మండలంలోని సూరారం గ్రామంలో వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండే గుంతలను నివారించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

◆ డివిజన్ మంజూరు చేసేదాకా విశ్రమించం

రామాయంపేట(మెదక్): ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ మంజూరు చేసేదాకా విశ్రమించమని అఖిలపక్ష నేతలు అన్నారు. రామాయంపేటలో అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలు శనివారం నాటికి 118 రోజులకు చేరుకున్నాయి. రామాయంపేట , నార్సింగి, నిజాంపేట, చిన్నశంకరంపేట మండలాలను కలుపుతూ డివిజన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.

◆ కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

కొడిపల్లి(నర్సాపూర్)/ శివ్వంపేట(నర్సాపూర్): /మనోహరాబాద్(తూప్రాన్): జీపీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె విరమించమని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ తెలిపారు. శనివారం జిల్లా వ్యాప్తంగా జీపీ కార్మికులు సమ్మె నిర్వహించారు. శివ్వంపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు ఒంటి కాలుపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు.

◆ నూతన ఏఈఈగా శ్రీకాంత్

పెద్దశంకరంపేట(మెదక్): పేట విద్యుత్ శాఖ ఏఈఈగా శ్రీకాంత్ శనివారం బాధ్యతలు స్వీకరించారు.